జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం | 18 | జూన్ | 2025 | పేజీలు: 10



# భూ భారతి రెవెన్యూ సదస్సుని బహిష్కరిస్తున్నాం

సదస్సులో రైతుల ఆందోళన, బహిష్కరణ ప్రకటన

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

గో బ్యాక్ అధికారులు అంటూ రైతుల నినాదాలు

రైతుల భూముల్ని వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలి

భూ సమస్యలు పరిష్కరించాకే సదస్సులు నిర్వహించాలి

యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి): ఫార్మాసిటీ రైతులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ రెవెన్యూ సదస్సును బహిష్కరిస్తున్నామన్నారు. నానక్ నగర్ లో మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతులు అధికారుల్ని అడ్డుకొని రైతులకు న్యాయం జరిగే వరకూ రెవెన్యూ సదస్సు జరగనివ్వమని సదస్సును అడ్డుకున్నారు. ఫార్మాసిటీని రద్దు చేస్తామని ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ సదస్సు కోసం వచ్చిన అధికారుల్ని సదస్సులో రైతులు ప్రతిఘటించారు. గో బ్యాక్ గో బ్యాక్, అధికారులు గో బ్యాక్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో అధికారులు చేసేదేమీ లేక సదస్సు నిర్వహించకుండానే వెనుదిరిగారు. సదస్సు కన్నా ముందు రైతులు అధికారులకు వినతి అందజేశారు. గత ఆరు నెలలుగా రైతులకు రైతు భరోసా గాని రైతు బీమా గాని వర్తించడం లేదని అన్నారు. ఫార్మాసిటీ కోసం సేకరించిన భూములు కాకుండా రైతులు ఇవ్వడానికి నిరాకరించిన భూములను నిషేధిత జాబితాలో ఉంచారని అన్నారు. నిషేధిత జాబితాలో నుంచి తమ భూముల్ని ఎందుకు తొలగించడం లేదని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం నుండి రైతు సంక్షేమ పథకాలు అమలు కాకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిషేధిత జాబితాలోని భూముల్ని వెంటనే ఆన్లైన్లో నమోదు చేసి రైతు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలన్నీ పరిష్కారమయ్యాకే రెవెన్యూ సదస్సు నిర్వహించాలని అన్నారు. అప్పటివరకు రెవెన్యూ సదస్సును బహిష్కరిస్తున్నామని రైతులంతా చెప్పారు. ఆందోళనలో పలువురు రైతులు పాల్గొన్నారు.



## శంషాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా

# అభివృద్ధికి కృషి



ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ మున్సిపాలిటీలోని 25 వార్డులలో 11 కోట్ల 4 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి): శంషాబాద్ ను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధికి కృషి చేస్తానని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 11 కోట్ల 4 లక్షల తో మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డులలోని సాతంరాయ్, సిద్దంతి,కాపుగడ్డ,మహానగర్ కాలనీ,మక్త,బృందావన్ కాలనీ, గొల్లపల్లి, తొండుపల్లి,కిషన్ గూడ, ఊట్ పల్లి, మధురానగర్, ఆర్బీనగర్ కాలనీ లలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లు పార్కు అభివృద్ధి, వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుతో ..మిగతా 2లో

## తాడ్ బంద్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్.17(ప్రజా జ్యోతి ): దేశ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, క్షేమంగా ఉండాలని మల్కాజ్ గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ తాడ్ బంద్ దేవాలయం లోని ఆంజనేయ స్వామికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అయన సతీమణి మమతా రెడ్డి లు మంగళవారం బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్ , బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మెన్ టి ఎన్ శ్రీనివాస్ లతో కలిసి ప్రత్యేక పుజలు నిర్వహించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఇటీవల జరిగిన విమాన ప్రమాదం అత్యంత ..మిగతా 2లో



# సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు..

సికింద్రాబాద్ / కంటోన్మెంట్ .జూన్ 17( ప్రజా జ్యోతి ): ఒక బాధితుడి ఫోన్ కోసం వెతుకుతుంటే.. చోరీకి గురైన 77 ఫోన్లు బోయినపల్లి పోలీసులకు లభించాయి. ఈ ఘటనకు సంబంధించి మంగళవారం బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో సి ఐ తిరుపతి రాజు , డి ఐ సర్ధార నాయక్ ల అద్వర్యం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం కు హాజరైన బేగంపేట్ ఎసిపి గోపాలకృష్ణమూర్తి ఆ నిందితుల తోపాటు వారి వద్దనుండి స్వాధీనం చేసుకున్న ఫోన్ లను మీడియా ముందు ప్రవేశ పెట్టారు అయన తెలిపిన వివరాల ప్రకారం ..గత శుక్రవారం మధ్యాహ్నం గంటలకు ఉప్పల్‌లోని ..మిగతా 2లో

## గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సర్వీసులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**తహసిల్దార్ ఎస్ రవీందర్**



**మోమిన్ పేట్ జూన్ 17 (ప్రజా జ్యోతి):** గ్రామాలలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసిల్దార్ రవీందర్ ఉపతహసిల్దార్ సురేష్ కుమార్ పేర్కొన్నారు మంగళవారం మోమిన్ పేట్ మండల పరిధిలోని టేకులపల్లి మొరంగపల్లి గ్రామాలలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూముల సమస్యలు ఏవైనా తప్పు పడ్డ సరి చేసుకోవడానికి ముఖ్య అవకాశం కల్పించారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు అవకాశం ఉన్నప్పుడే సరిచేసుకోని బాధ్యత ప్రజలపై ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి ఉప తాసిల్దార్ సురేష్ ఆర్ ఐ గోవర్ధన్ సరిత మహేష్ గౌడ్ అలివేలు రెవెన్యూ సిబ్బంది కార్యదర్శులు తదితరులు పాల్గొనడం జరిగింది

## తాడ్ బంద్ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మొదటి పేజీ తరువాయి...**

దుర్దుష్టకరమని ఆ ప్రమాదం తనను ఎంతో కలిచివేసిందని అఅన్నారు , అదేవిధంగా హెలిక్యాపిటర్ ప్రమాదం లో ఆరుగురు మృతించెందడం కూడా విషాద కరం అని అన్నారు , గత కొన్ని రోజులుగా దేశం లో ఎక్కడో ఒక చోట ప్రమాదాలు సంభవిస్తూ ప్రజలు మృత్యువాత పడుతారని అన్నారు , ఆ కుటుంభాలకు దేవుడు ధైర్యాన్ని అందిచాలని ప్రజలను చల్లగా చూడాలని ప్రజలందరూ హాయిగా, ఆనందంగా ఉండాలని దేవుడిని పూజించినట్లు తెలిపారు. కార్యక్రమం లో బోయినపల్లి మార్కెట్ యార్డ్ మాజీ సభ్యుడు దేవుల పల్లి శ్రీనివాస్ , ప్రభాకర్ , సాయి , కిరణ్ , సురేష్ తదితరులు పాల్గొన్నారు

## చీరతో ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకుని వృద్ధుడు మృతి



**బాలానగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** అనారోగ్య కారణంగా ఓ వృద్ధుడు చీరతో ఫ్యాన్ కోక్కానికి ఉరిపోసుకొని మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోగల కోమటి బస్తీలో నివాసముండే 66 సంవత్సరాల ఎస్ సత్యనారాయణ తండ్రి పాపయ్య (66),కు ఇద్దరు కుమారులు, ఒక కూతురు, భార్య, భర్త వేరువేరుగా ఉంటున్నారు. కాగా సత్యనారాయణకు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఫ్యాన్ కోక్కానికి ఉరి వేసుకుని మృతి చెందాడు. తన కుమారుడు వెల్లి చూడగా ఫ్యాన్ కొక్కనికి వేలాడుతుండడంతో బాలానగర్ పోలీసులకు సమాచారాన్ని అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని కిందికి దింపి పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



# శంషాబాద్‌ను ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధికి కృషి

**మొదటి పేజీ తరువాయి...**

కలిసి శంకుస్థాపనలు,,ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నాను అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దపీట వేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని, సీసీ రోడ్లు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ప్రజలకు ఎంత సేవ చేసిన తక్కువే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు



తీసుకువచ్చి ఇంక నియోజకవర్గంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనులను అన్నింటిని అంచలంచలుగా పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మారెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్తా,నీరటి రాజు, సంతోష్ గౌడ్, నందు, బద్రునాయక్, జల్లపల్లి నరేందర్, రామకృష్ణారెడ్డి,సంజయ్ యాదవ్, రేఖ గణేష్ గుప్తా, అజయ్, మహేందర్ రెడ్డి, జహంగీర్ ఖాన్, అంజాద్, ఆయిల్ కుమార్, తాజ్ బాబా, అన్వర్ చెన్నం అశోక్, చంద్రారెడ్డి, గణేష్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, లావణ్య శ్రీనివాస్ గౌడ్, బండి భాగ్యలక్ష్మి, లక్ష్మీ శ్రీనివాస్ గౌడ్, కొనముల భారతమ్మ, సురేష్ గౌడ్, మేకల వెంకటేష్, బొబ్బిలి శేఖర్, బొబ్బిలి కృష్ణ, శంషుద్దీన్, ఇర్ఫాన్ ఖాన్, మున్సిపల్ ఏఈ నరేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ లక్ష్మయ్య, మున్సిపల్ సిబ్బంది,మహిళలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్‌ఫోన్లు దొంగిలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్టు..

**మొదటి పేజీ తరువాయి...**

పీర్జాదిగూడకు చెందిన కోలా రాజానర్సింహ మధ్యాహ్నం తాడ్‌బండ్ సిగ్నల్ దాటుతుండగా,బైక్,బైక్ దగ్గర పడిఉన్న గుర్తు తెలియని వ్యక్తికి సహాయం చేయడానికి ప్రయత్నించాడు ఇంతలో మరొక వ్యక్తి గాయపడినట్లు నటిస్తు అతని దృష్టిని మళ్లించి అతని రియల్ మీ సి 53 ఆండ్రాయిడ్ సెల్ ఫోన్ దొంగిలించి ఇద్దరు బైక్‌పై పారిపోయారు , వెంటనే బాధితుడు అదేరోజు బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.బాధితుడి ఫిర్యాదు మేరకు బోయిన్‌పల్లి డి ఐ సర్ధార నాయక్ క్రైమ్ బృందం తోకలిసి నిందితులను గుర్తించడానికి దాదాపు 250 పైగా సిసి కెమెరాలను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు ,ఈ క్రమంలో బోయిన్‌పల్లి లోని తాడ్‌బండ్ చౌరస్తా వద్ద సోమవారం తమ సిబ్బంది వాహనాల తనిఖీలు చేస్తుండగా ముగ్గురు నిందితులు నంబర్ ప్లేట్లు లేని 2బైకులతో అనుమానాస్పదంగా పారిపోతుండగా వారిని బోయినపల్లి పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ క్రమం లో సీసీ ఫోటేజ్ ల కూడా పరిశీలించారు దీంతో ఈ నెల పదమూడు శుక్రవారం కోలా రాజానర్సింహ ఫోన్ దొంగిలించి పారిపోయింది కూడా ఈ ముగ్గురి పనేనని గుర్తించిన పోలీసులు



మరింత లోతుగా దర్యాప్తు ప్రారంభించారు నిందితులు ఒడిస్సా రాష్ట్రం నుండి వచ్చి హైదరాబాద్ మల్లాపూర్ హౌసింగ్ బోర్డ్ లో నివాసం ఉంటున్న గంట చిన్న,శ్రీకాంత్ ప్రధాన్,ఆవుల గోపి రావు లు సైబరాబాద్ పరిధిలోని మియాపూర్, అత్తాపూర్, మేడ్చల్,బాచుపల్లి,చందానగర్,నార్సింగి పోలీస్ స్టేషన్ ల పరిధిలోను పలు దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించినట్లు ఆయన తెలిపారు దీంతో నిందితుల వద్ద నుండి 77 సెల్ ఫోన్లు, రెండు బైక్ లు స్వాధీనం చేసుకున్నారు వీటి విలువ సుమారు 25లక్షల రూపాయలు ఉంటుందని ఆయన తెలిపారు నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ఎసిపి తెలిపారు. కాగా తప్పించుకుపోయిన మరో నిందితుడు జాగీర్ ను త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు.సెల్ ఫోన్ దొంగలను పట్టుకోవడంలో ఎంతో చాకచక్యంగా వ్యవహరించిన బోయిన్ పల్లి ఎస్ హెచ్ ఓ తిరుపతి రాజు,డిఐ సర్దార్ నాయక్ డిఎస్ఐ తుల్జారాం, సిబ్బంది ని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పేరుమాల్ ప్రత్యేకంగా అభినందించారని .అదేవిధంగా వారికి రివార్డులు కూడా అందజేసేందుకు పోలీస్ కమిషనర్ కు సిఫార్సు చేసినట్లు అయన తెలిపారు.ఈ సమావేశంలో ఎస్ఐ లు శివశంకర్,కల్పన,మణి మాలా, చందర్,వై లక్ష్మయ్య,వి లక్ష్మయ్య, సిబంది తులసి దాస్ , సునీత , మురళి , రాజేష్ , మనోహర్ రెడ్డి ,శివ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమ వేడుకలు

## సిడిపిఓ ప్రమీల



**మోమిన్ పేట్ జూన్ 17 (ప్రజా జ్యోతి )** మూడు నాలుగు సంవత్సరాల చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమ వేడుకలను నిర్వహించడం జరిగిందని సిడిపిఓ ప్రమీల అన్నారు మంగళవారంమోమిన్పేట్ మండలంలో సూపర్వైజర్ పి పుష్పలత డ్యూటీ ఎమ్మార్వో సురేష్ కుమార్ ఆర్ ఐ గోవర్ధన్ గౌడ్.ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట వారోత్సవాలు భాగంగా అన్ని గ్రామాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సిడిపిఓ ప్రమీల మాట్లాడుతూ మూడు నాలుగు సంవత్సరాల చిన్నారి బాలబాలికలను వారి వారి గ్రామాల అంగన్వాడీ కేంద్రాలకు పంపేయాలని తల్లిదండ్రులకు సూచించారు పిల్లలు శారీరకంగా మానసికంగా సామాజికంగా ఎదుగుతారని అన్నారు అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే ఫుడ్డు పిల్లలకు ఆరోగ్యానికి మంచిది అని అందులో విటమిన్స్ ఎక్కువగా పిల్లలకు లభిస్తాయని తెలిపారు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలకు గుడ్లు, పాలు బాలింతలకు పౌష్టిక ఆహారం అందజేస్తారని అన్నారు ప్రభుత్వం పిల్లల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు పౌష్టికాహారాన్ని అందజేస్తుందని తెలిపారు బాలింతలకు గర్భిణీ స్త్రీలకు ఆరోగ్యకరమైన టువంటి ఫుడ్డును అందజేస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రేణుక మమత భాగ్య ప్రమీల వసంత ఆయలు సరిత బాలమ్మ ఏఎన్ఎంలు విమల అన్నపూర్ణ ఆశ వర్కర్స్ పిల్లల తల్లిదండ్రులు చిన్నారి బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు





# దుర్గం చెరువులో అంగన్వాడీ లో ఘనంగా సామూహిక అక్షరాభ్యాస వేడుక.





**మోమిన్ పేట్ జూన్ 17 ప్రజా జ్యోతి** మోమిన్ పేట్ మండలం దుర్గం చెరువులో అంగన్వాడీ కేంద్రంలో మంగళవారంసామూహికఅక్షరాభ్యాసకార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విలేజ్ సెక్రెటరీఅనితఆధ్వర్యంలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నపిల్లల తల్లిదండ్రులు చిన్నపిల్లలకు పలకపైన అమ్మ అనే అక్షరంతో అక్షరాలు పిల్లల్లో నోటితో అక్షరాలను చదివించడం రాపిచ్చడం అంగన్వాడి సిబ్బంది వారితోపాటు పిల్లల తల్లిదండ్రులు ఎంతో సంతోషపడేలా అంగన్వాడీ టీచర్ మంగమ్మ రాములమ్మ అంగన్వాడికి ముఖ్య అతిథిగా పాల్గొనగా విలేజ్ సెక్రెటరీ.అనిత. ప్రైమరీ స్కూల్ బృందం.నాగలక్ష్మి సుమలత శకుంతల సయ్యద్ హాజరయ్యా. ముందుగా చదువుల తల్లి సరస్వతీ మాత చిత్ర పటానికి పూజలు నిర్వహించి చిన్నారుల తల్లుల సమక్షంలో సంప్రదాయ రీతిలో పలక బలపం చేత పట్టించి పిల్లలకు అక్షర శ్రీకారం గావించారు.కార్యక్రమంలో (ఆయలు)లక్ష్మి అనసూయ విద్యార్థిని విద్యార్థులతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# వీరశైవ కళ్యాణ మండపంలో అగ్నిప్రమాదం

## ఘటన స్థలాన్ని పరిశీలించిన బిజెపి నాయకులు

## ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



**తాండూర్ జూన్ 17 ప్రజాజ్యోతి:-** తాండూరు పట్టణ శివార్లో గల వీరశైవ కళ్యాణ మండపంలో మంగళవారం రోజు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం సంభవించింది. ఇట్టి విషయం తెలుసుకున్న బిజెపి నాయకులు తాండూరు పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు నాగారం మల్లేశం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్ మాజీ కౌన్సిలర్లు సాహెూ శ్రీలత అంతారం లలితక్క బంటారం భద్రేశ్వర కిరణ్ ముదిరాజ్ దోమ కృష్ణ చిదిరి ప్రకాష్ కందనేలు సంగమేశ్వర్ మంతటి రాజు సతీష్ కుమార్ బబ్లు ఘటన స్థలానికి చేరుకుని వీర శైవ సమాజం యాజమాన్యం ప్రతినిధులతో మాట్లాడి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం సంభవించడంతో ఇట్టి విషయాన్నీ స్థానిక అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారని చెప్పారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసినట్లు వివరించారు. అగ్నిప్రమాదంతో వీరశైవ సమాజం కళ్యాణమండపంలోని పలు సామాగ్రి అగ్నికి కాలిపోవడంతో

తీవ్రంగా నష్టం జరిగిందని చెప్పారు. అగ్నిప్రమాదంలో నష్టపోయిన వీరశైవ సమాజం కళ్యాణమండపం నిర్వాహకులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**మోమిన్ పెట్ జూన్ 17 (ప్రజా జ్యోతి )** ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సీఎం రిలీఫ్ ఫండ్ 8లక్షల 65 వేల ఐదు వందల రూపాయలు చెక్కులను 13 మందిలబ్ధిదారులకు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ వర్తిస్తుందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్దీన్ సురేందర్ బాల్ రెడ్డి మహంత్ స్వామి కృష్ణ ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణాను నివారించండి

## తాండూరు సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు



**తాండూర్ జూన్ 17 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణ చివర్లోని కాగ్న నదిలోని సహజ సంపద అయినా ఇసుకను కొందరు అక్రమంగా తరలించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని తాండూరు పట్టణ అధ్యక్షుడు నాగారం మల్లేశం పలువురు బిజెపి నాయకులు తాండూర్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తాండూరుకు అత్యంత విలువైన సహజ సంపద కల్గిన కాగ్నా నది నుంచి వందలాది ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తరలిస్తూ తాండూరు పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తూ వాహనలను అతివేగంగా నడుపుతున్నారని గుర్తు చేశారు. ఇదేంటని ప్రజలు అడ్డుకుంటే వాళ్ళపై దౌర్జన్యానికి దిగుతున్నారని సబ్ కలెక్టర్కు వివరించామని చెప్పారు. అంతేకాకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తులు అడ్డు వచ్చినా వారిని బూతు మాటలు తిడుతూ ఎవ్వరికి చెప్పుకుంటారో చెప్పుకోండి మేము ఇలానే చేస్తాం మీరు మమ్మల్ని ఏం చేయలేరని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని చెప్పారు. ఇప్పటికైనా సబ్ కలెక్టర్ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు అంతారం లలిత, జిల్లా కార్యదర్శి బంటారం భద్రేశ్వర్, పట్టణ ఉపాధ్యక్షులు దోమ కృష్ణ, మంతటి రాజు, కందనెల్లి సంగమేశ్వర్, చిదిరి ప్రకాష్, పట్టణ ప్రధాన కార్యదర్శి అంతారం కిరణ్, సతీష్ కుమార్, బాబులు సబ్ కలెక్టర్ ను కలిసిన వారిలో ఉన్నారు.

## హర్కర వేణుగోపాల్ రావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఆకుల నరేందర్ ముదిరాజ్



బాలానగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (ప్రోటోకాల్ పౌర సంబంధాలు) హర్కర వేణుగోపాల్ రావు జన్మదినం సందర్భంగా మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషర్మెన్ కమిటీ వైస్ ఛైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకులు నరేందర్ మాట్లాడుతూ నిత్యం ప్రజాసేవలలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్



కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి) : విద్యార్థులపై నేరెళ్ల శారద చూపిస్తున్న శ్రద్ధకి ధన్యవాదాలు తెలుపుతూ అదేవిధంగా కార్పొరేట్ కళాశాల్లో చదువుతున్న విద్యార్థులతో పాటు గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు కూడా న్యాయం చేయండి. గురుకుల కళాశాలలో నీరు, మరుగుదొడ్లు వసతి, తినే ఆహారం కూడా సరిగా లేదంటూ విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతు, విద్య వ్యవస్థను ఆగం చేస్తున్న అంశాలపై కూడా దృష్టి సారించాలని కోరుతున్నాము. ప్రతి విద్యార్థికి నిత్యావసర వస్తువులతో సహా అన్ని వసతులు కల్పించి వారికి సహకరించాలని బిఆర్ఎస్ వి స్టేట్ జనరల్ సెక్రటరీ అశ్వంత్ కుమార్ డిమాండ్ చేసారు.

# శివరాంపల్లి రైల్వే గేట్ నుండి రాకపోకలు ప్రారంభించాలి

**రైల్వే గేట్ మూసివేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందులు**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్,మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**సికింద్రాబాద్ లోని రైల్వే నిలయం లో రైల్వే డిజిఎం ఉదయ్ నాథ్ కోట్ల కలిసి వినతిపత్రం అందించిన బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్,మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**



రాజేంద్రనగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి)శివరాంపల్లి రైల్వే గేట్ నుండి రాకపోకలు ప్రారంభించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్,మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శివరాంపల్లి రైల్వే గేట్ రహదారి మూసివేత గోడ నిర్మించడం వల్ల మైలార్దేవుపల్లి డివిజన్ లోని చాలా కాలనీల ప్రజలు ఈ సమస్య వల్ల పడుతున్న ఇబ్బందులు రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి, డివిజన్లోని ముఖ్య నాయకుల తో కలిసి చేవెళ్ళ ఎంపి కొండ విశ్వేశ్వర్ రెడ్డిని విన్నపించడంతో స్పందించిన ఎంపి తన కార్యాలయం నుంచి రైల్వే అధికారికి విన్నప ప్రతి బాధిక సంబంధించిన వినతి పత్రాన్ని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మంగళవారం హైద్రాబాద్ సికింద్రాబాద్ లోని రైల్వే నిలయం లో రైల్వే డిజిఎం ఉదయ్ నాథ్ కోట్లను కలిసి వినతి పత్రం అందజేస్తూ



సమస్యను వివరిస్తూ గత 3 సంవత్సరాల క్రింద శివరాం పల్లి రైల్వే స్టేషన్ దగ్గర ఉన్నటువంటి రోడ్ మెయింటెనెన్స్ వర్క్ పేరు చెప్పి, క్లోజ్ చేశారు. కాని ఇప్పటి వరకు ఓపెన్ చేయలేదు, రోడ్ కి అడ్డంగా గోడ నిర్మించారు,ఈ రోడ్ 40 సంవత్సరాలు గా మా యొక్క మైలార్దేవుపల్లి డివిజన్లోని చాలా కాలనీ

వాసూలు ఇది ముఖ్యమైన రహదారిగా వాడుతున్నారు,ఇది ఆరంఘర్ రైల్వే అండర్ పాస్ కంటే ముందు నుంచి వాడుతున్నటువంటి పురాతన రోడ్ ఇది బంధు చేయడం వల్ల చుట్టూ పక్కల ఉన్నటువంటి ప్రజలకు చాలా ఇబ్బందులు, స్కూల్,కాలేజి లకు వెళ్ళే విద్యార్థులు కు చాలా ఇబ్బందిగా ఉందని, ముఖ్యంగా విద్యార్థుల అత్యవసర సేవలకు, రోజువారి రవాణాకు చాలా ముఖ్యమైనదని తెలియజేయడం జరిగిందన్నారు. గోడ నిర్మించడం కారణంగా మార్గము మూసి వేయబడటం వలన నివాసితులు దాదాపు 5 నుంచి 6 కిలోమీటర్ల వరకు ప్రయాణించాల్సి వస్తుంది. దీనివల్ల నా ముఖ్యంగా 108 అంబులెన్స్, సేవలు, ఆసుపత్రులకు చేరుకోవడంలో గణనీయమైన అసౌకర్యం మరియు జాప్యం ఏర్పడిందని వివరించడం జరిగిందన్నారు.సానుకూలంగా స్పందించిన డిజిఎం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సాదిస్తానని దీనికి సంబంధించిన కింది స్థాయి అధికారులతో పూర్తి సమాచారం తీసుకొని సమస్య తీరే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పాండు యాదవ్, సీనియర్ నాయకులు సంతు గౌడ్, మధుసూదన్ రెడ్డి, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న కారు ఒకరు మృతి



కొడంగల్ జూన్ 17 ప్రజా జ్యోతి న్యూస్ :కోడంగల్ పట్టణ కేంద్రంలో 163 జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది, ఈ ప్రమాదంలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది, కోడంగల్ లోని రాఘవేంద్ర ఆసుపత్రి దగ్గరలో ముందు వెళ్తున్న లారీని వెనక నుండి కారు ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది, కారులో రవి, శివకుమార్, గుర్తు తెలియని వ్యక్తి ముగ్గురు ఉండగా అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా, గుర్తుతెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి, రవి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు, కారు వేగాన్ని కంట్రోల్ చేయకపోవడంతో వెనుక నుంచి లారీని ఢీకొనింది, కోడంగల్ మండలం రావులపల్లి గ్రామానికి చెందిన రవి హైదరాబాద్ నుండి పరిగి మీదుగా కోడంగల్ వస్తుండగా రాత్రి 11:30 సమయంలో బస్సులు లేకపోవడంతో రవిని శివకుమార్ లిఫ్ట్ అడగగా కోడంగల్ వరకే వెళుతున్నట్లు చెప్పడంతో పక్కనే ఉన్న మరో గుర్తు తెలియని వ్యక్తి కోడంగల్ వరకు వస్తానని కారులో ఎక్కి ప్రయాణిస్తుండగా కోడంగల్ లోని రాఘవేంద్ర ఆస్పత్రి సమీపంలో వెనక నుండి కారు లారీని ఢీకొట్టడంతో శివకుమార్ శివకుమార్ అక్కడికక్కడ మృతిచెందదడు, శివ కుమార్ కోస్గిలోని తన మిత్రులతో కలిసి శ్రీశైలం వెళ్లేందుకు రాగ ఈ ఘటన చోటు చేసుకుంది, రావుపల్లి గ్రామానికి చెందిన రవి స్వల్ప గాయాలతో బయటపడ్డారు, మరో గుర్తు తెలియని వ్యక్తి కి తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు, అక్కడ చికిత్స పొందుతున్న వ్యక్తి దగ్గర ఎలాంటి గుర్తింపు కార్డు, సెల్ ఫోన్ లాంటిది ఏమీ లేవని, ఈ వ్యక్తి వివరాలు కావాలంటే కోడంగల్ లోని పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఎస్ఐ జివి. సత్యనారాయణ తెలిపారు. శివకుమార్ మామ యాదగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర

**గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్**

**శంషాబాద్ మున్సిపాలిటీ గొల్లపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్, సీనియర్ నాయకులు చంద్రారెడ్డి**



**రాజేంద్రనగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులది కీలకపాత్ర అని శంషాబాద్ మున్సిపాలిటీ గొల్లపల్లి మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ గొల్లపల్లి లోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సీనియర్ నాయకులు చంద్రారెడ్డి తో కలిసి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన మాజీ కౌన్సిలర్ చెన్నం అశోక్.

ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చదువుకున్నప్పుడే తన జీవితంలో సంతోషంగా



ఉంటారన్నారు. ప్రతి ఒక్క మనిషి విద్యార్థి దశ నుండే తన లక్ష్యాన్ని ఎంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులుచెప్పిన ప్రతి పాఠాన్ని శ్రద్ధగా విని చదివి పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన చదువులను ఇంటి వద్ద కూడా విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలు చదువుకునే విధంగా ప్రోత్సహించాలన్నారు. ప్రతి ఒక్కరికి చదువుతోనే జ్ఞానం వస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎంతో అనుభవం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని వాళ్లు ప్రతి ఒక విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నష్ఠ స్థాయికి ఎదగాలనేదే వారి లక్ష్యం అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా ఉపాధ్యాయులకు సపోర్టుగా ఉండాలన్నారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ పిల్లలను డాక్టర్ను, ఇంజనీర్ ను, ఒక సైంటిస్ట్ ను చేయాలని సంకల్పంతో ముందుకు వెళ్లాలన్నారు. మేము కూడా ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఎల్.ఎల్.బి చేసి, ఒక కౌన్సిలర్ గా గెలిచి ప్రజలకు సేవ చేస్తున్నాం మంటే అది కేవలం చదువుకోవడం వల్లే అని అన్నారు. విద్యార్థులు కూడా మంచిగా చదువుకొని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.

ఈ కార్యక్రమంలో గణేష్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, సతీష్, శేఖర్, ప్రవీణ్,

ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు బడుల్లో అధిక ఫీజులను నియంత్రించాలి

**డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య**

**తడిసి మోపెడవుతున్న ఫీజులతో తప్పని ఇబ్బందులు**

**నిబంధనలు పాటించని బడుల గుర్తింపు రద్దు చేయాలి**



**యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ప్రైవేటు విద్యాసంస్థలు ఇబ్బడి ముబ్బడిగా ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజుల దందాను అరికట్టాలని డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆలంపల్లి జంగయ్య అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన యాచారం మండల కేంద్రంలో మాట్లాడారు. జూన్ విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో ప్రైవేటు బడుల పేరుతో తల్లిదండ్రుల వద్ద ఫీజుల పేరుతో వసూలు చేస్తున్న ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయని అన్నారు. ఫీజుల విషయంలో విద్యాధికారులు దృష్టి సారించాలని అన్నారు. ప్రవేట్ విద్యాసంస్థల యజమాన్యం ఇష్టానుసారంగా వసూలు చేస్తున్న ఫీజులు అరికట్టాలని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయాలని అన్నారు. 25 శాతం పేద విద్యార్థులకు ఉచిత విద్య అమలు చేయాలని డిమాండ్ చేశారు. పుస్తకాలు, నోట్ బుక్కులు, యూనిఫామ్ పేరుతో తల్లిదండ్రుల నుండి ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. తక్షణమే ప్రైవేటు విద్యాసంస్థల పట్ల సంబంధిత విద్యాధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని కోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో విద్యార్థులతో ఆందోళన చేపడుతామన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేసిన మాజీ సర్పంచ్ భీమప్ప హౌసింగ్ ఏఈ అన్సరి



**బషీరాబాద్ జూన్ 17 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం మాసాన్ పల్లి గ్రామపంచాయతీలో మంగళవారం రోజు బోయిని అఖిల లబ్ధిదారు స్థలంలో ఇందిరమ్మ ఇండ్లకు మాజీ సర్పంచ్ భీమప్ప, హౌసింగ్ ఏఈ అన్సరి, పంచాయతీ కార్యదర్శి జీవన్ భాస్కర్, ఆధ్వర్యంలో ఇంటి నిర్మాణానికి ముగ్గులు పోసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంలో మాజీ సర్పంచ్ బీమాప్ప మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు ఆ మాట ప్రకారమే ఈరోజు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ఇండ్లు కట్టుకోలేని స్తోమత లేని గ్రామీణ పేదల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న బృహత్ పథకం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం అని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతినగర్ 1 సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా మాచర్ల విష్ణు

**శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్**



**కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలో సోమవారం ప్రగతి నగర్ 1లో జరిగిన వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా మాచర్ల విష్ణుగెలుపొందిన విషయం విధితమే. మంగళవారం కూకట్ పల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుల శివకుమార్ ప్రగతి నగర్ 1లో గెలుపొందిన అధ్యక్షుడు మాచర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శిగా రఘుగౌడ్, కోశాధికారి శంకర్ రావు లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మందుల శివకుమార్ మాట్లాడుతూ ఈ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలలో మాచర్ల విష్ణు ప్యానల్ గెలుపొందడం హర్షించదగ్గ విషయమని అన్నారు. అసోసియేషన్ ఎన్నికల ముందు ప్రతిరోజు ప్రగతి నగర్ లో గడపగడపకు తిరుగుతూ ఆవు దూడ గుర్తుకు ఓటు వేయాలని ప్రతి ఓటర్లకి విజ్ఞప్తి చేశానని, మాచర్ల విష్ణు విజయం కోసం తనదైన శైలిలో కృషి చేసి గెలిపించామని అన్నారు. ప్రగతి నగర్ ను అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ఆయన మాచర్ల విష్ణును కోరారు.

## బడ్జెట్ పాఠశాలలకు సహకరించండి..

### డీఈఓ కు ట్రస్మా వినతి



కూకట్ పల్లి, జూన్ 17 (ప్రజా జ్యోతి) : బడ్జెట్ స్కూళ్ల సమస్యలను దృష్టిలో పెట్టుకొని పాఠశాల యాజమాన్యాలకు సహకరించాలని మేడ్చల్ జిల్లా విద్యాశాఖ అధికారిని ట్రస్మా నేతలు కోరారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డీఈఓ విజయ్ కుమారి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ట్రస్మా నూతన కమిటీ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబులు ఈ సందర్భంగా ఆమెను సత్కరించారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో బడ్జెట్ పాఠశాలను ఇబ్బందులు పెట్టే విధంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇబ్బడి ముబ్బడిగా పాఠశాలలు పుట్టుకొస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీటిపట్ల తల్లిదండ్రులు అప్రమత్తమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ట్రస్మా జిల్లా నాయకులు గడ్డమీది బాలరాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపేటలో యువకుడి అదృశ్యం



కేశంపేట జూన్ 17 ( ప్రజా జ్యోతి) కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి శివ 32 సంవత్సరాలు అదృశ్యం అవడంపై కుటుంబ సభ్యులు కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు సిఐ నరహరి తెలిపారు పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి కొత్తపేట గ్రామానికి చెందిన మామిడి అంజయ్య గౌడ్ అనసూయమ్మ దంపతుల కు ఇద్దరు ఇద్దరు ఆడపిల్లలు ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు వీరిలో పెద్దవాడైన కుమారుడు శివ షాద్నగర్ సివిఆర్ న్యూస్ ఛానల్ లో రిపోర్టర్ గా పనిచేసేవాడు ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు గత కొంతకాలంగా ఆర్థిక ఇబ్బందులతో మనస్థాపానికి గురై ఈ నెల 12 తారీకు సాయంత్రం 5-30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయాడని తెలిపినట్లు సి ఐ నరహరి తెలిపారు తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

## వాతావరణంలో వస్తున్న మార్పుల వలన

# ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

### జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్

### జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలతో రాజేంద్రనగర్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో వాటర్ వర్క్ డిపార్ట్మెంట్, ఇంజనీరింగ్, హైడ్రా, డిఆర్ఎఫ్, ఎస్ఎఫ్ఓ, ఆర్ఎఫ్ఓ, ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్



రాజేంద్రనగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి) వాతావరణంలో వస్తున్న మార్పుల వలన ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ సూచించారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఆదేశాలతో మంగళవారం రంగారెడ్డి జిల్లా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో వాటర్ వర్క్ డిపార్ట్మెంట్, ఇంజనీరింగ్,హైడ్రా, డిఆర్ఎఫ్, ఎస్ఎఫ్ఓ, ఆర్ఎఫ్ఓ, ట్రాఫిక్ పోలీసులతో సమీక్ష సమావేశం నిర్వహించినజిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవికుమార్.



ఈ సందర్భంగా మాట్లాడుతూ దీనివల్ల ట్రాఫిక్ జామ్ రోడ్లపై నీరు నిలవడం జరుగుతుందన్నారు ఎక్కడికక్కడ చెత్త పేరుకొని పోవడం వలన ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కావున ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని డిపార్ట్మెంట్స్ కోపరేషన్ చేసుకుంటూ వాటర్ లాగింగ్ సమస్యను ట్రాఫిక్ సమస్యలు ఇతరత్న సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు. ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే 15 నిమిషాలలో స్పాట్ కి చేరుకొని చేసుకొని ఏదైనా మ్యాన్ హోల్ ఓపెన్ చేయాల్సి వస్తే అక్కడ సింగ్ బ్రాండ్స్ ని ఏర్పాటు చేయాలని, ఆ తర్వాత ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందన్నారు. ఇందులో భాగంగా రాజేంద్రనగర్ మిషన్ కన్వర్జేషన్ గ్రూప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కాబట్టి ఏదైనా సమస్య వస్తే గ్రూప్లో పోస్ట్ చేయాలని తద్వారా ఆ ఏరియా కు సంబంధించిన వారు అప్రమత్తమై వెంటనే స్పాట్ కి చేరుకొని సమస్యను పరిష్కరించగలరని అన్నారు. శిథిలావస్థలో ఉన్న బిల్డింగ్ ని కూడా ఐడెంటిఫై చేశారు. కాబట్టి వర్షాలు ఎక్కువగా వచ్చినప్పుడు వారినే అప్రమత్తం చూసి తగిన షెల్టర్ కూడా కల్పించాలని అన్నారు. అదేవిధంగా హైడ్రా నుండి కూడా వార్డుకి 9 మంది ఉన్నారు. కాబట్టి ఏదైనా సమస్య వస్తే వారికి కూడా సమాచారం ఇచ్చి సమస్య పరిష్కరించుకోవాలని ఆదేశించారు.


జిహెచ్ఎంసి యాప్ లో కూడా ప్రజలు వారి యొక్క సమస్యలను పోస్ట్ చేస్తున్నారు కాబట్టి వర్క్ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. ఎలక్ట్రికల్ టీం కూడా ఎక్కడైనా పోల్స్ పడిపోయిన చెట్లు విరిగిపోయిన వాటిని సరిచేసి విద్యుత్ సమస్యలు రాకుండా చూసుకోవాలన్నారు.

# సంక్షేమ సంఘాలు కాలనీల అభివృద్ధికి పట్టుకొమ్మలు

### శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ



కూకట్ పల్లి, జూన్ 09 (ప్రజా జ్యోతి) : కాలనీలు అభివృద్ధి చెందాలంటే సంక్షేమ సంఘాలు ఎంతో దోహదపడతాయని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ 1 కాలనీలో జరిగిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలలో అధ్యక్షుడిగా భారీ మెజార్టీతో గెలుపొందిన మాచర్ల విష్ణు కాలనీ వాసులతో కలిసి పీఏసీ చైర్మన్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాచర్ల విష్ణుని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రగతి నగర్ 1 కాలనీలో త్రాగు నీరు, డ్రైనేజీ, రోడ్లు వంటి అన్ని మౌలిక సదుపాయాలు అందించామని అన్నారు. ఇంకా ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.



కొత్తగా నియమితులైన కమిటీ సభ్యులు కాలనీ ప్రజలందరికీ అన్నివిధాల సహకారాన్ని అందిస్తూ, కాలనీ అభివృద్ధికి తోర్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మందుల శివకుమార్, శ్రీరాములు వెంకటేష్, శ్రీనివాస్, వాణి, అనిత, బ్రహ్మం, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# యోగా శరీరాన్ని, మనస్సును, శ్వాసను ఆలోచనలను ఏకం చేస్తుంది

**: శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ**

**యోగా సంగం కార్యక్రమాన్ని నిర్వహించిన పీఐబీ, సీబీసీ కార్యాలయం**

**మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహణ**



**జూన్ 17 (ప్రజా జ్యోతి) :** యోగా అనేది భారతీయ ప్రాచీన సంప్రదాయాన్ని ప్రతిబింబించే గొప్ప ఆధ్యాత్మిక పరిచయం అని, ఇది శరీరాన్ని,మనస్సును,శ్వాసను, ఆలోచనలను ఒకే దారిలో ఉంచేలా చేస్తుందని ప్రముఖ యోగా గురువు శ్రీ ఓం ప్రకాశ్ స్వర్ణ అన్నారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పత్రికా సమాచార కార్యాలయం, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయాలు 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు యోగా అవగాహన కార్యక్రమం 'యోగా సంగం' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కవాడిగూడ లోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.యోగా అనేది కేవలం వ్యాయామంగా కాకుండా, సంపూర్ణ జీవన విధానంగా పనిచేస్తుందని ఆయన స్పష్టంగా వివరించారు.యోగా అనేది కేవలం శారీరక సాధనమే కాకుండా, మానసిక ప్రశాంతతను కూడా అందిస్తుంది.

**యోగాను రోజువారీ జీవనశైలిలో భాగంగా చేస్తే శారీరక ఆరోగ్యం మెరుగవుతుంది.**

యోగా అనేది మనకు ఆరోగ్యాన్ని,మానసిక ప్రశాంతతను కలిగించే సమగ్ర సాధన పద్ధతి.యోగా ద్వారా సంపూర్ణ ఆరోగ్యకర జీవన శైలిని అలవరుచుకోవటం, మానసిక ప్రశాంతత, శారీరక దారుఢ్యాన్ని పెంపొందించుకోవటం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ కార్యాలయ సముదాయంలోని అధికారులు, ఉద్యోగులకు అవగాహన కల్పించినట్లు పిఐబి , సిబిసి అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ తెలిపారు.

మహిళా జర్నలిస్టులు, ఉద్యోగుల కోసం 'హార్మోన్ల నుండి వైద్యం వరకుః మహిళల ఆరోగ్యంపై యోగా ప్రభావం' అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం 'వార్త' నిర్వహించారు.






శారీరక, మానసిక శ్రేయస్సుపై దృష్టి సారించిన ఈ సమావేశానికి దాదాపు 50 మంది జర్నలిస్టులు, మహిళా ఉద్యోగులు హాజరయ్యారు. పిఐబి హైదరాబాద్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శృతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి స్వాగతం పలుకుతూ, యోగా వంటి సంపూర్ణ ఆరోగ్య అభ్యాసాల ప్రాముఖ్యతను తెలిపారు.

నేచర్ క్యూర్ ఆసుపత్రికి చెందిన వైద్యురాలు డా.వైష్ణవి మహిళల ఆరోగ్య సమస్యలకు సంబంధించి ప్రాణాయామం, ఆసనాలు సహా యోగా పద్ధతులను ప్రదర్శించారు. నాడి శోధన, అనులోమ్ విలోమ్ వంటి శ్వాస పద్ధతుల ద్వారా ఒత్తిడి నుంచి ఏ విధంగా ఉపశమనం కలిగుతుందో వివరంగా తెలిపారు.

## అధికారుల నిర్లక్ష్యం వలన

# బిబి దుర్గంధ వాసనలో లక్ష్మీ నగర్ వాసులు





**శేరిలింగంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లినియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధి లో అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టీ పట్టనట్లు వ్యవహరిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ కాలనీలో డ్రైనేజీ లైన్ మళ్లించకుండా చెరువు సుందరీకరణ పేరుతో కనీస ప్రత్యామ్నాయం లేకుండా డ్రైనేజీ నీళ్లను కాలనీలోకి వదిలేయడం వలన కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కాలనీ వాసులు విజ్ఞప్తి చేయగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, బీజేపీ నాయకులు ,కాలనీ వాసులతో కలిసి పర్యటించి సంబంధిత జిహెచ్ఎంసి ఉప కమిషనర్, ఇరిగేషన్, వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడి ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, వెంటనే పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, లేనియెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జోనల్ కార్యాలయాన్ని ముట్టడించి అధికారులను నిలదీస్తామని ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నరసింహ రాజు, నియోజకవర్గ కన్వీనర్ రాఘవేంద్రరావు, సీనియర్ నాయకులు నాగేశ్వర్ గౌడ్, మాణిక్ రావు, గుండె గణేష్ ముదిరాజ్, విజయేందర్, శ్రీనివాస్, శివరాజ్ ,శివారెడ్డి,రాము,పాపయ్య, మొదలవారు పాల్గొన్నారు.

# భారత్‌తో ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ బంధం

**ఇథియోపియా నుంచి హైదరాబాద్‌కు నేరుగా విమానం**



**హైదరాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** ఆఫ్రికా ఖండంలో అతిపెద్ద విమానయాన సంస్థ, ప్రపంచంలో శరవేగంగా విస్తరిస్తున్న ఎయిర్‌లైన్ బ్రాండ్ అయిన ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ భారతదేశంలోని హైదరాబాద్‌కు నేరుగా ప్యాసింజర్ సర్వీస్ మొదలు పెట్టినట్లు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ గ్రూప్ సీఈఓ మెస్ఫిన్ తస్యూ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వారానికి మూడుసార్లు నడిచే ఈ విమాన సర్వీసును ఆడిస్ అబాబా బోల్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ప్రముఖుల సమక్షంలో ప్రారంభించినట్లు తెలిపారు. ఢిల్లీ, ముంబై, బెంగళూరు, అహ్మదాబాద్, చెన్నై ఈ ఐదు నగరాలకు ఇథియోపియన్ ఎయిర్‌లైన్స్ వారానికి 50కి పైగా ప్రయాణికుల, కార్గో విమాన సర్వీసులు నడిపిస్తోందన్నారు.

# కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ అనుబంధ సంస్థగా ధరణ్ ఇన్‌ఫ్రా

**హైదరాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** మౌలిక సదుపాయాలు, ఇపీసీ సేవలలో ప్రముఖ పేరున్న కేబీసీ గ్లోబల్ లిమిటెడ్ పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరణలో భాగంగా ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పూర్తిగా కొత్త యాజమాన్యంలోని అనుబంధ సంస్థను ఏర్పాటు చేస్తున్నట్లు ఆ సంస్థ ప్రతినిధులు మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ జూన్ 13న జరిగిన బోర్డు డైరెక్టర్ల సమావేశంలో దీనిని ఆమోదించినట్లు తెలిపారు.

# విద్యుత్ ఘాతంతో పాడిగేద మృతి



**చేవెళ్ల, జూన్ 17(ప్రజా జ్యోతి):** ప్రమాదవశత్తు విద్యుత్ ఘాతంతో పాడి గేదె మృతి చెందిన ఘటన మంగళవారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో చోటుచేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామానికి చెందిన జూకంటి బుచ్చయ్య అనే రైతుకు చెందిన పాడి గేదె మేత మేసేందుకు పొలం గట్టు వద్దకు వెళ్లింది. అయితే మేత మేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్తు తీగకు తగిలి గేదె అక్కడికక్కడే మృతిచెందింది. ఈ ఘటనతో రూ.50 వేల వరకు నష్టం జరిగినట్లు బాధిత రైతు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు.

## నెలకు రూ. 25, 906 స్టైఫండ్ ఇవ్వాలి




**చేవెళ్ల, జూన్ 17(ప్రజా జ్యోతి):** ప్రతి నెలా రూ. 25,906 స్టైఫండ్ ఇవ్వాలని వైద్య విద్యార్థులు డిమాండ్ చేశారు. మంగళవారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని మహేందర్ రెడ్డి మెడికల్ కాలేజీ, హాస్పిటల్ ఎదుట విధులు బహిష్కరించి 150 మంది విద్యార్థులు (సివిల్ సర్జన్స్) ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీవో 59 ప్రకారం తమకు ప్రతి నెలా రూ.25,906 ఇవ్వాల్సి ఉందని, అయితే ప్రభుత్వం రూ.5 వేలే ఇస్తామంటోందని మండిపడ్డారు. ఇవి కూడా మూడు నాలుగు నెలలకు ఒకసారి వస్తున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమకు ప్రతి నెలా రూల్ ప్రకారం రావాల్సి స్టైఫండ్ ఇవ్వాలని కోరారు.

## హైడ్రా కమిషనర్ రంగనాథం చెరువులను కాపాడండి

### బిఆర్ఎస్ నాయకులు మిద్దెల మల్లారెడ్డి



**శేరిలింగంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి):** హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెరువులను కాపాడుతున్నాము దానికి సంబంధించి చాలా మందిని ఏర్పాటు చేశాము ఒక్కొక్క చెరువుకు ఒక్కొక్క అధికారిని పెట్టాము అని ప్రతినిత్యం పత్రికల ద్వారా మీడియా ద్వారా తెలియపరుస్తున్నాడు కానీ హఫీస్ పెట్ డివిజన్ పరిధిలోని బచ్చుకుంట లో మట్టి నింపుతున్నారు అని మేము తమరి సంబంధిత అధికారులకు మేము వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేసినాము కానీ ఇంతవరకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్య తీసుకోలేరు ఎందుకని తమరు చెప్పేవి పత్రికల వరకే పరిమితమా పనులు లేవా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.కావున మేము ఫిర్యాదు చేసినా కానీ పట్టించుకోని అధికారి పైన చర్య తీసుకుంటూ మట్టిని నింపిన వారిని సిసి పుట్టేసి ద్వారా గుర్తించి వారి పైన కూడా చర్య తీసుకుని చెరువులోని మట్టిని తక్షణమే తీసివేయగలరని నిరంతరం ప్రజల కోసం పోరాటం చేసే మీ మిద్దెల మల్లారెడ్డి డిమాండ్ చేస్తున్నాడు.

## ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో డొనేషన్‌ల పేరుతో

# జరుగుతున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి

### బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్

### బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో మంగళవారం ఉన్నత విద్యా మండలి కమిషన్ కార్యాలయం ముందు ధర్నా,ఆందోళన

**రాజేంద్రనగర్, జూన్ 17 (ప్రజా జ్యోతి)** ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో డొనేషన్ ల పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రభుత్వం అరికట్టాలి బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సేవెళ్ళ మహేందర్ డిమాండ్ చేశారు.బీజేవైఎం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సెవెళ్ళ మహేందర్ ఆధ్వర్యంలో ఉన్నత విద్యా మండలి కమిషన్ కార్యాలయం ముట్టడి, ధర్నా,ఆందోళన నిర్వహించారు.






అనంతరం ఉన్నత విద్యా మండలి కమిషన్కు వినతి పత్రం అందజేసిన బీజేవైఎం నాయకులు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థుల యొక్క సీట్ల భర్తీవిషయంపై ఎటువంటి అవకతవకలు జరగకుండా చూడాలని, డొనేషన్ల పేరు మీద విద్యార్థుల యొక్క తల్లిదండ్రులపై అధిక భారం మోపుతూ ఫీజుల దోపిడీకి పాల్పడుతున్న కళాశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాంటి కళాశాలల యొక్క గుర్తింపును రద్దు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్షిప్ విడుదల కానీ కారణంగా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులు ఒక సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి కళాశాలల గుర్తింపుని వెంబడే తొలగించే ప్రయత్నం చేస్తూ, ఈ సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని




ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు మహేష్, తరుణ్, చితరంజాన్, కుమార్, సంతోష్, ప్రధాన కార్యదర్శిలు సామల పవన్, గణేష్, సురేష్, కోశాధికారి యోగి, కార్యదర్శి ప్రవీణ్, అశోక్, నాయకులు సుధీంద్ర శర్మ, అరవింద్, వినీత్, అనిత, మహేందర్, భగీరత్, నితిన్, అవినీష్, నరేన్, గోవర్ధన్, రామకృష్ణ, ఆకాష్, అరుణ్, చక్రి, వినేయ్, రాఘవేంద్ర, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

## జానంపేట శ్రీ భవాని మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

### దేవాలయ ప్రారంభోత్సవ మొదటి మంగళవారం సందర్భంగా పూజలు చేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్

### హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు



**నందిగామ, జూన్ 17(ప్రజాజ్యోతి):** జానంపేట శ్రీ భవాని మాత దేవాలయంలో బీఆర్ఎస్ యువ నాయకుడు వై. రవీందర్ యాదవ్ మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయం ప్రారంభోత్సవ అనంతరం మొదటి మంగళవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు. శ్రీ భవాని మాత అమ్మవారిని శక్తి స్వరూపిణిగా, లక్ష్మీదేవిగా ఆరాధించడం మన హిందూ సంప్రదాయమని, గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల ప్రజలు అమ్మవారికి పూజలు చేయడం ఆనవాయితీ అని అభిప్రాయపడ్డారు. మనశ్శాంతి కోసం మన ఇష్ట దైవాన్ని నిత్యం పూజించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ నాయకులు బచ్చలి నరసింహా, సుజీవన్, పిల్లి శేఖర్, జూపల్లి శంకర్, చెట్ల నరసింహా, నంద కిషోర్, నందిగామ శ్రీనివాస్, చెట్ల జంగయ్య, నరసింహా, భువనేశ్వర్ రెడ్డి, గుండు అశోక్, కొండ మల్లేష్, మంగ శ్రీశైలం, చెర్క శివ, పిట్టల మల్లేష్, రాజు తదితరులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

### చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి



**చేవెళ్ల జూన్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేవెళ్ల పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 2 సంవత్సరాల పైబడిన చిన్నారులను అంగన్వాడి పాఠశాలలకు పంపించాలని తల్లిదండ్రులకు సూచించారు. పిల్లలకు అక్షరాలు, అంకెలు, బొమ్మలతో కూడిన అభ్యాసన సామాగ్రిని ఉపయోగించి సులువుగా అక్షరాలు నేర్పుతరన్నారు. ప్రతి కుటుంబం అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి టీచర్లు ఆయాలు అందిస్తున్న సేవలు వెలకట్టలేని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఉమా రాణి, మాజీ వార్డు సభ్యులు హరికృష్ణ, అంగన్వాడి టీచర్స్ ఆయాలు పాల్గొన్నారు.

# నీటి సమస్య తీర్చిన
# పిఏసిఏస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి

### రెండు లక్షలతో బోరు మోటర్ వేయించిన గోనె ప్రతాప్ రెడ్డి

### నీటి సమస్య తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



**చేవెళ్ల జూన్ 17(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం తంగడపల్లి గ్రామంలో సొంత ఖర్చులతో బోరు వేయించి ప్రజల నీటి సమస్యను ముడిమ్యాల పిఏసిఏస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి పరిష్కరించారు. బుధవారం తంగడపల్లి గ్రామంలో మంచినీటి సమస్య ఉందని గ్రామస్తులు ముడిమ్యాల పిఏసిఏస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంచి మనసుతో సమస్యను తీర్చేందుకు ప్రజల కోసం సొంత ఖర్చులు రెండు లక్షలతో కొత్తగా బోరు మోటర్ ను వేయించి నీటి సమస్యను పరిష్కరించారు. మంగళవారం గ్రామంలోని పెద్దలు స్విచ్ ఆన్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా గోనె ప్రతాపరెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ప్రజలకు సమస్య వస్తే తన వంతు కృషి చేయడానికి సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఇటీవల గ్రామంలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి తన వంతు 1 లక్ష 51 వేలు, శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకు 51 వేలు విరాళంగా అందించారని గ్రామస్తులు గుర్తుచేసి కృతజ్ఞతలు తెలిపి గోనె ప్రతాప్ రెడ్డిని అభినందించారు. ఆ భగవంతుని ఆశీస్సులు గోనే ప్రతాప్ రెడ్డి కుటుంబం పై ఉండాలని వారు ఆకాంక్షించారు. మున్ముందు సమాజ సేవ చేస్తూ ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ సర్పంచ్ అనూష సత్తయ్య గౌడ్, రాములు గౌడ్, సయ్యద్ గయాన్, శ్రీనివాస్ గౌడ్, చంద్రయ్య గౌడ్, రాఘవేందర్ రెడ్డి, సుధాకర్ గౌడ్, అజీమ్ శ్రీకాంత్ రెడ్డి నర్సిరెడ్డి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులకు చక్కటి స్పందన

### చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య

### రెవెన్యూ సదస్సులలో 36 దరఖాస్తులు స్వీకరణ




**చేవెళ్ల జూన్ 17(ప్రజా జ్యోతి):** గ్రామాలలో కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుందని చేవెళ్ల తహసిల్దార్ కృష్ణయ్య తెలిపారు. మంగళవారం చేవెళ్ల పరిధిలోని కేసారం, అల్లవాడ గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కేసారం వార్డులో 16, అల్లవాడ గ్రామంలో 20 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.... గ్రామాలలో రెవెన్యూ సదస్సులకు ప్రజల నుంచి చక్కటి స్పందన లభిస్తుందన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకుంటున్నారని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వీకరించిన దరఖాస్తులు క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసిల్దార్ రాజేంద్ర, ఆర్ ఐ, రెవెన్యూ సిబ్బంది, కేసారం మాజీ సర్పంచ్ రమేష్ గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా రాష్ట్ర జి.సత్యజిత్ రెడ్డి




**హైదరాబాద్, జూన్ 17 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్(ఐఎన్ టియుసి) రాష్ట్ర అధ్యక్షులుగా జి.సత్యజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నారాయణగూడాలోని జిఎస్ఆర్ భవన్ లో జరిగిన సమావేశంలో ఐఎన్ టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్

సమక్షంలో యూనియన్ నాయకులు ఏకగీవ్రంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. యూనియన్ కు ప్రస్థుతం ఇన్చార్జీగా ఉన్న కందుల ఉపేందర్ అధ్వర్యంలో పనిచేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోద మల్లేల్ గౌడ్, ఇ.నాగరాజు, యూనియన్ గ్రేటర్ అధ్యక్షులు దయానంద్, టి.మధుకరాచారి, సిల్వారెడ్డి, గంజి యాదగిరి, చంచు మధు, యాదగిరి, ప్రభాకర్, నవీన్, జిన్నమోని యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ భవనానికి నిధులు మంజూరు..!

### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు



**నందిగామ, జూన్ 17(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ లో నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేపట్టాలని మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కలిసి పాత భవనాన్ని పరిశీలించారు. గ్రామ ప్రజల కోరిక మేరకు వెంటనే స్పందించి ఎమ్మెల్యే శంకర్ ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు మంజూరు చేశారు. చేగూర్ గ్రామస్థులు ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం, ఆవుల శివ శంకర్, రవితేజ, భాస్కర్ గౌడ్, డీలర్ శ్రీనివాస్, రాజు గౌడ్, నరేంద్ర, యాదయ్య, కృష్ణయ్య, గిరి గౌడ్, నర్సింగ్ రావు, శ్రీను, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల ఖర్చుపై విచారణ జరపండి



### టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింహులు

**హైదరాబాద్ జూన్ 17(ప్రజా జ్యోతి):** గత బిఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ పండుగల కోసం ఆడపడుచులకు చీరల పంపిణీ చేశారు. రాష్ట్రంలో చాలా ప్రాంతాల్లో మహిళలు నాణ్యతతో కూడిన చీరలు ఇవ్వడం లేదని నిరసనలు చేపట్టారు. అసలు చీరల కోసం ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎంత ఖర్చు పెట్టిందని యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ నుంచి సమాచారహక్కు చట్టం ద్వారా ప్రశ్నించింది. ఆ సంస్థ సమాచారం వివిధ పత్రికలలో వచ్చింది.

వారి సమాచారం ప్రకారం వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు సమాచారం ఇచ్చారు. ఆ డబ్బులన్నీ దేని కోసం ఎంత ఖర్చు పెట్టారో అర్థం కావడం లేదు. ఇందులో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగ మయిందని తెలుస్తోంది.

దీనిపై తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విచారణ జరిపి నిజాలు బయటపెట్టాలని

తెలుగుదేశం పార్టీ పోలీట్ బ్యూరో సభ్యులు బక్కిని నర్సింహులు కొరారు.

## రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేయాలి

**రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ కు రైతుల వినతి**



**యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** రైతులకు రైతు భరోసా వర్తింపజేయాలని కోరుతూ తాడిపర్తిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ అయ్యప్పకు రైతులంతా వినతి అందజేశారు. హైకోర్టు వెలువరించిన తీర్పును గౌరవించకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఆన్లైన్లో భూములు నమోదు చేయాలని కోర్టు ఆర్డర్ ఇచ్చినా కోర్టు ఆర్డర్ ను అధికారులు తోసిపుచ్చేలా వ్యవహరించడం తగదని అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ఫార్మసిటీ నోటిఫికేషన్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ సాక్షిగా రద్దు చేసినట్లు ప్రకటించిందని అన్నారు. హైకోర్టు రైతులకు అన్ని హక్కులు కల్పించాల్సిందిగా కోర్టు తీర్పు వెలువరించిందని నోటిఫికేషన్ లో ఉన్న భూములకి ఎటువంటి పరిహారం చెల్లించకూడదని రైతుల వద్ద ఎటువంటి భూసేకరణ చేయవద్దని కోర్టు తీర్పు వెలువడిందని అన్నారు. వ్యవసాయ భూములకు గత ప్రభుత్వం కూడా రైతుబంధు ఇవ్వడం జరిగిందని ఈ క్రమంలో కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులందరికీ రైతు భరోసా వర్తింపజేయాలని విన్నవించారు. వినతి ఇచ్చిన వారిలో పలువురు రైతులు ఉన్నారు.

## ప్రభుత్వబడి వైపు ప్రవేట్ విద్యార్థులు.






**ధారూర్ జూన్ 17(ప్రజా జ్యోతి )** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు ప్రవేట్ విద్యార్థులు క్యూ కట్టారు.ప్రభుత్వ బడి ముద్దు ప్రైవేటు బడి వద్దు అనే నినాదంలా చాలమంది అంటున్నారు.వేలకు వేలు ఫీజులు మేమెందుకు కట్టాలి ప్రభుత్వ బడి ఉండగా అని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.మా గ్రామంలోని పాఠశాలలోనే చదివిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్ మంచి ఆలోచన చేసి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ చేస్తున్న తల్లిదండ్రుల అభినందించారు. మన పాఠశాలలో నిష్ణాతులైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొరంగపల్లి అశోక్, ఉపాధ్యాయ బృందం బి. యాదమ్మ, జి.అరుణ,బి. శాంతమ్మ,యం.సరిత,కె. అరుణ. తదితరులు పాల్గొన్నారు.

# ఏటీఎంకు రోజు తాళం




**అందుబాటులోకి రాని సేవలు**

**నెల రోజులుగా ఏటీఎంకు తాళం.. తప్పని ఇబ్బందులు**

**ఏటీఎం సేవలు లేకపోగా బ్యాంకులో సేవల ఆశ్రయం**

**గడువులోగా బ్యాంకులోనే ఉన్న సేవల నిరాకరణ**

**ఏటీఎం సేవల్ని అందుబాటులోకి తేవాలని విన్నపం**

**యాచారం, జూన్ 17 (ప్రజాజ్యోతి):** ఏ సమయంలోనైనా వినియోగదారులకు ఏటీఎం సేవలు అందుబాటులో ఉండాల్సి ఉండగా నెల రోజులుగా ఏటీఎంకు తాళం వేసి ఉండడంతో ఏటీఎం సేవలు అందుబాటులో లేవని వినియోగదారులు వాపోయారు. మేడిపల్లి నక్కర్తలో ఇండియన్ బ్యాంక్ ఎటిఎంకు తాళం వేసి ఉంచిన పరిస్థితి ఇదీ. రోజు ఏటీఎంకు తాళం వేసి ఉండడంతో ఖాతాదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ఏటీఎం మూసీ ఉండడంతో ఖాతాదారులు వెనుతిరిగి బ్యాంకు లోపల సేవల్ని ఆశ్రయిస్తున్నారు. నిర్ణీత సమయానికి బ్యాంకు లోపలే ఉన్న ఖాతాదారులకు సేవలు అందించాల్సి ఉండగా సరిగ్గా సమయానికి టైం క్లోజ్డ్ బోర్డు తగిలిస్తారనిచెబుతున్నారు. సమయమైన బ్యాంకులో ఉన్నవారికి సేవలందించాలని కోరారు. ఏటీఎంలో నగదు డిపాజిట్ ల సౌలభ్యం కోసం మెషన్లను అప్డేట్ చేస్తున్నామని ఇలా రోజు చెబుతు అలసత్వం ప్రదర్శిస్తున్నారని అయినా నెల రోజులు గడుస్తున్నా ఏటీఎం సేవలు అందుబాటులోకి రావడం లేదన్నారు. మరోవైపు ఖాతాదారులు గ్రామీణులు కావడంతో బ్యాంక్ అధికారులు అప్పుడప్పుడు సంయమనం కోల్పోయి దురుసుగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఖాతాదారులకు ఏ బ్యాంకు అయినా క్రమం తప్పకుండా మెరుగైన సేవలు అందించాల్సి ఉండగా ఈ బ్యాంకు మాత్రం ఏటీఎం సేవల విషయంలో భిన్నంగా వ్యవహరిస్తుందని చెప్పారు. ఖాతాదారులకు, వినియోగదారులకు మెరుగైన సేవలందించేలా తీరు మార్చుకోవాలని ఏటీఎం సేవల్ని అందుబాటులోకి తేవాలని కోరారు.

# జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌తో మంజీరా రోడ్ పరిశీలించిన వి జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి,జూన్17(ప్రజాజ్యోతి):** జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ తో కలిసి మంజీర రోడ్డులో పర్యటించిన టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్..హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని మంజీర రోడ్డు,మదీనగూడా ఈర్ల చెరువు ను డిసి మోహన్ రెడ్డి గారు,జిహెచ్ఎంసీ ఇంజినీరింగ ఎస్సీ శంకర్ నాయక్ గారు,డిఈ శ్రీదేవి,ఏఈ ప్రతాప్,ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ...తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి .ఏ.రేవంత్ రెడ్డి, మంత్రి.దుద్దిల శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం చర్చిస్తూ, హైదరాబాద్ నాలుదిక్కుల చేపట్టాల్సిన అభివృద్ధి



పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు..కాంగ్రెస్ పార్టీకి జీ.హెచ్.ఎం.సి అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిపై పక్క ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని,డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్.నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని

,ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు..